వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 12 జనవరి, 2024

# దరఖాస్తుల నమోదు వేగవంతం

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



సూర్యాపేట కలెక్టరేట్, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి):ప్రజాపాలన దరఖాస్తుల నమోదుప్రక్రియ వేగవంతంగా కొన సాగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులు23మండలాలు,5 మున్సిపాలిటీలకు సంబంధించి ఆన్ లైన్ నమోదు58 బృందాల సభ్యులతో కొనసాగుతుందని పేర్కొన్నారు. గురువారం వరకు 3,48,515 దరఖాస్తులను ఆన్ లైన్ లో డేటాఎంట్రీ చేశామన్నారు.

# పండుగకు ఊరికి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త

### రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ హెచ్చరిక



జనవరి 11 రామకృష్ణాపూర్ (వాయిస్ టుడే) సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో సొంత ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లే గ్రామాల, కాలనీ, అపార్ట్మెంట్ వాసులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరి గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు సొంత ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఇంట్లో ఉన్నటువంటి నగదు, బంగారు వెండి, ఆభరణాలను బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలి ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో దాచకుండా తమతోపాటే తీసుకువెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళ్లాల్సినప్పుడు ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సార్లు ఏర్పాటు చేసుకోవాలని, తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వివరాలు నమోదు చేసుకోవాలి. వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, వాహనాలు ఇంటి ఆవరణలో భద్రపరుచుకోవాలి నమ్మకమైన వ్యక్తులను సెక్యూరిటీగా నియమించు కోవాలని, ఇంట్లో స్వీయ రక్షణకై సిసి కెమెరాలను అమర్చు కోవాలి,ఆన్లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో ప్రత్యక్షంగా చూసుకోవచ్చు సెక్యూరిటీ సర్వే లైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో గానో ఉపయోగపడతాయని, అలాగే ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కటన్ వెయ్యాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ ఉంచాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం లేకుండా చూడాలని వాటిని గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని, గ్రామంలో పట్టణంలో, కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని డయల్ 100 కు కాల్ చేయాలని ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే దొంగతనాల నియంత్రణ సులభం అవుతుందని తెలిపారు.



### సొంత నిధులతో విద్యా వాలంటరీలను నియమించిన మంగాయి సందీప్ ఫౌండేషన్ చైర్మన్ మంగాయి సందీప్ రావు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 11: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల్ బిలోలి గ్రామంలో మంగాయి సందీప్ ఫౌండేషన్ చైర్మన్ మంగాయి సందీప్ రావు ఆధ్వర్యంలో సొంత నిధులతో. విద్యా వ్యాలెంటీలను నియమించడం జరిగింది స్కూల్ టైం లో పాటలు చెప్పడంతో పాటు విద్యార్థులకు కోసం సాయంత్రం ట్యూషన్ చెప్పించడం జరుగుతుందని ముందు ముందు ఇలాంటి స్కూల్ కి సపోర్ట్ గా ఉంటానని తెలిపారు. సేవలందిస్తూ యువతకు ఆదర్శంగా నియమిస్తున్నారు ఈ కార్యక్రమంలో బిల్లుని సర్పంచ్ నర్సింగ్ రావు కాంతారావు మంగాయి నర్సింగ్ రావు వహీద్ సాయిలు టీమ్ మెంబర్స్ షఫీ అహ్మద్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందిద.

# మెడికల్ ఇన్ వాలిడేషన్ అయినా వారికి కారుణ్య నియామకాలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 11: సింగరేణి కార్పొరేట్ పరిధి లోని వివిధ డిపార్ట్మెంట్ లలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయి కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు/వారసులకు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య ఆదేశాల మేరకు ఈ రోజు తేదీ: 11.01.2024, గురువారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్ నందు ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు ముఖా ముఖి నిర్వహించారు.

ఈ కార్యక్రమములో ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు/వారసులను ఆయా డిపార్ట్మెంట్లకు సంబందించిన అధికారుల / ఉద్యోగుల మరియు సాక్షుల సమక్షములో ముఖా ముఖి నిర్వహించి వారసుల యొక్క వివరాలను నమోదు చేశారు. ఈ సంధర్భముగా ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖా ముఖి నిర్వహించిన తరువాత వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందచేస్తామని తెలిపారు. ఈ ముఖా ముఖి లో ఉద్యోగం పొందే వారసులకు ఉద్యోగం లో చేరిన తరువాత ఎటువంటి నాగాలు చేయకుండా క్రమ శిక్షణతో కష్ట పడి పని చేస్తూ వృత్తి లో మంచి పేరు తెచ్చుకోవాలని, ఇంటర్నల్ పరీక్షలలో అర్హత సాధించి ఉన్నత స్థాయిలకు చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు తో పాటు ఏసిఎంఓ విక్టర్ వందనం, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిప్యూ.పిఎం బి. సుశీల్ కుమార్, ఎస్ఈ(ఈ & ఎం) ఎన్.నరేంద్ర కుమార్, డిప్యూ.ఎస్ఈ( సివిల్) రవి కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శైలజ, జూనియర్ ఆసిస్టంట్ సాయి స్వప్నిల్ , సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు/వారసులు పాల్గొన్నారు.



# గ్రామీణ ఉపాధిహామీ చట్టరక్షణకై ఉద్యమిస్తాం...

సూర్యాపేట: జనవరి 11(వాయిస్ టుడే ప్రతినిధి.) ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీలకు ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు జాబు కార్డు అనుసంధానం ఆధారంగా వేతనాలు చెల్లింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పని ప్రదేశాలను డ్రోన్ యంత్రం ద్వారా పర్యవేక్షణ చేసి ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలి అని ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మలకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా గొంతు నులిపే ప్రయత్నం చేస్తుందన్నారు బడ్జెట్ లో నిధులను పెద్ద ఎత్తున కోత విధించారు. గత సంవత్సరం 93 వేల కోట్ల రూపాయలు ఉన్న బడ్జెట్ 63 వేల కోట్లకు కుదించి వేసింది పని ప్రదేశాలలో రెండుసార్లు ఫోటోలు దింపి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు చెల్లించే పద్ధతిని అనుసరించడం వల్ల పని ప్రదేశాల్లో ఫోన్ సిగ్నల్ నెట్ సరిగా పనిచేయడం చేసిన కూలీల ఫోటోలు అప్లోడ్ గాక పెద్ద ఎత్తున వేతనాలు పెండింగు పడ్డాయి ఉపాధి పనికి పోతే వేతనాలు రావు అనే అభిప్రాయాన్ని కూలీలకు ప్రభుత్వమే కల్పిస్తున్నదని,ఈ సంవత్సరం నుండి తప్పనిసరిగా ఆధార్ చెల్లింపులు చేస్తామని అనడం అంటే ఉపాధి కూలీల పొట్ట కొట్టడం తప్ప మరొకటి కాదు ఆధార్ కార్డు అనుసంధానం కాకపోవడం వల్ల ఏడు కోట్ల జాబ్ కార్డులు అందులో ఉన్న సభ్యులు పనికి దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది చట్టం డైరెక్షనే ఉల్లంఘించడమే జాబు కార్డ్ ని రద్దు చేసే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం ఎలాంటి ఆధారం లేకపోయినా గ్రామ పంచాయతీ ఆఫీసులో పని కోసం దరఖాస్తు పెట్టుకుంటే జాబ్ కార్డు ఇచ్చి పని చూపించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాన్ని దని, చట్టంలో ఉన్న ఈ ప్రాథమిక హక్కును ఆధార్ కార్డు పేరు మీద ప్రభుత్వం హరించే ప్రయత్నం ఆరోపించారు. పని జరుగుతుందా లేదా అనేది సోషల్ ఆడిట్ కమిటీలు దేశవ్యాప్తంగా పరిశీలన చేసే పద్ధతి ఉంది వీటిని పక్కనపెట్టి డ్రోన్ యంత్రాల ద్వారా పరిశీలన చేయాలని డ్రోన్ యంత్రం తీసిన ఫోటోలు జాబ్ కార్డు ఆధార్ కార్డులో ఉన్నటువంటి ఫోటోలు సరిపోతేనే వేతనాలు చెల్లించాలని చెప్పడం అంటే చట్టం అమలు బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. దేశవ్యాప్తంగా 65% కంటే మించి ఆధార్ కార్డు జనరేట్ కాలేదనేది కేంద్ర,ప్రభుత్వాలు లెక్కలేచెబుతున్నాయిఅన్నారు. ఆధార్ కార్డు లేదని పేరు మీద జాబు కార్డు రద్దు చేయడం అంటే గ్రామీణ ఉపాధి చట్టం ప్రాథమిక లక్ష్యాలను తుంగలో తొక్కడమేఅని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఈ ప్రతి పాదన వెనక్కి తీసుకొని పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, కడియం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు బుడిగే ధనుంజయ్ గౌడ్, ఆరే రామకృష్ణారెడ్డి, పులసరి వెంకట ముత్యం, జాజిగల్ల ముత్తయ్య, అంజయ్య, ములకలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.






# కలెక్టరేట్ నందు ఘనంగా ఒడ్డే ఓటన్న జయంతి వేడకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి11: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం జిల్లా కలెక్టరేట్ నందు ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు,అర్.డి.ఓ రవీంద్రనాథ్, డి.బి.సి.డి.ఓ.ఇ ఇందిరా అధ్వర్యంలో వడ్డే ఒటన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఒడ్డె ఓటన్న జయంతి వేడుకలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది అట్టి నిర్ణయంలో భాగంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ యంత్రాంగం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు,యూత్ జిల్లా అద్యక్షులు బొదస్ కనక రాజు,వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి తేపేర్ల దుర్గారావు,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండికోట రవీందర్, గుర్రం శ్రీనివాస్,పెనుగొండ సాంబశివరావు,డైరెక్టర్ కుంచపు కాశి, కుమారస్వామి, పల్లపు సాయి రామ్,ముద్దంగుల వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ ప్రసన్నాంజనేయ మహంకాళి దేవాలయంలో వైభవంగా జరిగిన చండీయాగం

జనవరి 11 రామకృష్ణాపూర్ (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ పట్టణం లోని శ్రీ ప్రసన్నాంజనేయ మహంకాళి దేవాలయంలో గురువారం రోజున సంవత్సర కాలం ప్రతీ నెల జరుపబడే, రెండవ నెల చండి యాగం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది..ఈ చండియాగం శ్రీదేవి ఉపాసకులు బ్రమ్మశ్రీ ముస్త్యాల సంతోష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు అవధూత శర్మ,,వంశీ శర్మ,,సురేష్ శర్మ తదితరుల సమక్షంలో జరిగిన చండి హెూమం కార్యక్రమంలో మొదట గా గణపతి పూజతో ప్రారంభించి,,అమ్మ వార్ల పూజ కార్యక్రమంతో ముగిసింది. తదనంతరం భక్తులకు అమ్మవారి తీర్ద ప్రసాదాలు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో చండిహెూమ నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీపతి తిరుపతి గౌడ్ ,, గోవిందుల రమేష్, నిమ్మల సాయి, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

# జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఖానాపూర్ లో కార్డెన్ సెర్చ్

### నేరాలు అదుపు చేయడానికి కార్డెన్సర్ సీఐ మోహన్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 11: నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణములోని కరీం కాలనీలో కార్డన్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్డన్ సెర్చ్ ప్రోగ్రాం లో 52 మోటార్ సైకిల్ లను మరియు 4 ఆటో లను స్వాదిన పరుచుకోని, సరైన ధ్రువపత్రములు లేని వాహనములను పెండింగ్ చాలన్ ఉన్న వాహనములకు ఫైన్ విదించడం జరిగినది. ఇట్టి ప్రోగ్రాంలో సుమారు 200 మంది ప్రజలు పాల్గొన్నారు. ఖానాపూర్ సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తన వాహనమునకు అన్ని ధ్రువపత్రములు కలిగి ఉండాలని, తమ కాలనీలో అనుమానాస్పద వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదముగా కనపడితే పోలీస్ వారికి సమాచార మివ్వాలని, మైనర్ వ్యక్తులకు వాహనములు నడుపుటకు అనుమతించవద్దని, హెల్మెట్ ధరించాలని, అదేవిధముగా CC కెమెరాలను తమ కాలనీలో ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు సూచించారు. ఇట్టి ప్రోగ్రాం లో ఖానాపూర్ ఎస్సై జి లింబాద్రి , కడం ఎస్సై రాజు, పెంబి ఎస్సై రజనికాంత్, దస్తూరాబాద్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి ఖానాపూర్ పోలీస్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.


# నియోజకవర్గంలో రాజేష్ బాబుకు పెరుగుతున్న మద్దతు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్నా నేత వరుసగా బిజెపి నేతలను కలుస్తూ మద్దతు కూడగడుతున్న రాజేష్ బాబు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి11: నియోజకవర్గం లోని బిజెపి పార్టీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీ స్థానం కోసం టికెట్ ఆశిస్తున్న రాజేష్ బాబుకు నియోజకవర్గ బిజెపి కీలక నేతలు మద్దతు లభిస్తుంది. నియోజకవర్గ బిజెపి నాయకులతో పాటు వరుసగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిజెపి కీలక నేతలను కలుస్తూనే మద్దతును కూడగడుతున్నారు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమ పోరాటంలో కీలక పాత్ర పోషించిన బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుకు గతంలో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డారు అనంతరం. జరిగిన పరిణామాలతో భారతీయ జనతా పార్టీలో చేరి రామారావు పటేల్ గెలుపులో కీలక పాత్ర పోషించారు దీంతో రాబోయే ఎంపీ ఎన్నికకు నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు ఈ క్రమంలో బిజెపి ఎమ్మెల్యే రామారావు పటేల్ మహేశ్వర్ రెడ్డి మద్దతుతో మరింత ముందుకు వెళుతూ తన స్థానాన్ని పదిలం చేసుకుంటున్నారు.

# హిమాలయాలను అధిరోహించిన నిర్మల్ జిల్లా వాసి




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 11: నిర్మల్ జిల్లాలోని ముధోల్ నియోజకవర్గం కి చెందిన ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్ నలుగురు విద్యార్థులు జాతీయ సాహస క్రీడా పోటీలకు ఎన్నికయ్యారు ఎర్రం సురేష్ బోరిగం సంతోష్ బైంసా ఉమ్మేడ వినోద్ బోసి దీపిక మహాలింగి అందులో భాగంగా సముద్రమట్టానికి 2875. ఎత్తులో ఉన్న హిమాలయ పర్వతాన్ని. అధిరోహించారు దీంతో తెలంగాణ విశ్వవిద్యాలయ అధికారులు ప్రముఖులు ప్రశంసలు అందుకున్నారు